

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జ్యోతి

## మెజార్టీ సభ్యుల ఆమోదం మేరకే తీర్మానాలు

● ఎంపీపీ జ్యోతి

రామన్నపేట, జనవరి 5 : మెజార్టీ సభ్యుల అమోదం మేరకే పనుల తీర్మానాలు చేయడం జరిగిందని రామన్నపేట ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీ బలరాం తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో బీఆర్ఎస్ ఎంపీటీసీలతో కలిసి ఆమె విలేకరులతో మాట్లాడారు. నిధులు దుర్వినియోగం జరిగాయని కాంగ్రెస్, సీపీఎం ఎంపీటీసీలు చేస్తున్న ఆరోపణలపై విచారణకు సిద్ధమని తెలిపారు. తెలిపారు. విచారణలో తప్పు తేలితే పదవి నుంచి తప్పుకుంటానని, విచారణ జరిపించకుండానే అవిశ్వాసం పెట్టడం బాధాకరమన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసమే పని చేశామని తెలిపారు. తీర్మానాల్లో భాగస్వాములైన ఎంపీటీసీలు కూడా తనపై ఆరోపణలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో ఎంపీటీసీలు గొరిగె నర్సింహ, దోమల సతీశ్, వేమవరపు సుధీర్ బాబు, గాదె పారిజాత పాల్గొన్నారు.



క్రీడాకారులతో ఎస్ఐ లక్ష్మయ్య, సర్పంచ్ మహేందర్‌రెడ్డి

## క్రీడలతో మానసికోల్లాసం

రామన్నపేట, జనవరి 5 : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎస్ఐ లక్ష్మయ్య, సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వెల్లంకిలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడా పోటీలు దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు అవనగంటి నగేశ్, ఎడ్ల నరేందర్‌రెడ్డి, అయిటిపాముల పెద్దులు, కణతాల శశిధర్‌రెడ్డి, ఎర్రోళ్ల నర్సింహ, తాటిపాముల కిరణ్, గంజి భాస్కర్, అవనగంటి ప్రవీణ్, మధు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యువజన సంఘాల సమితి నాయకులు

## 12 నుంచి జిల్లాస్థాయి గ్రామీణ క్రీడలు

వలిగొండ, జనవరి 5 : ఈ నెల 12, 13, 14న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిట్టా రాధమ్మ ఫౌండేషన్, జిల్లా యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి గ్రామీణ క్రీడోత్సవాల వాల్ పోస్టర్‌ను మండల కేంద్రంలో యువజన సంఘాల సమితి నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బెల్లి చంద్రశేఖర్‌యాదవ్, మాజీ జడ్పీటీసీ కుసంగి రాములు, చిలుగూరి సత్తిరెడ్డి, మస్కు నర్సింహ, నానచర్ల రమేశ్, అంబటి మోహన్, కట్ట యాదగిరి, వంశీకృష్ణ, కంకల శ్రీనివాస్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : భూదాన్ పోచంపల్లిలో టూరిజం పార్క్‌లో జిల్లా యువజన సంఘాల ఆధ్వర్యంలో క్రీడా పోటీలను పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు ముద్దం సత్యంయాదవ్, మైసగోని వెంకటేశంగౌడ్, బాలం రామకృష్ణ, నాయకులు చేరాల నిఖిల్, చుక్క పవన్, దాసరి పవన్, చెక్క దేవిప్రసాద్, రేగొండ వరుణ్, వడ్లకొండ మల్లేశ్ పాల్గొన్నారు.

## మేళ్లచెర్వు పంచాయతీ రికార్డులు స్వాధీనం

మేళ్లచెర్వు, డిసెంబర్ 5 : మేళ్లచెర్వు గ్రామ పంచాయతీ కార్యాలయ రికార్డులను కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ నేతృత్వంలో అధికారులు శుక్రవారం పరిశీలించారు. పలు అంశాల్లో అవకతవకలు జరిగాయంటూ జిల్లా కలెక్టర్‌కు పలు ఫిర్యాదులు అందడంతో ఆయన ఆదేశం మేరకు పరిశీలన చేసి రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు ఆర్డీఓ తెలిపారు. పూర్తి విచారణ అనంతరం నివేదికను కలెక్టర్‌కు అందించనున్నట్లు చెప్పారు. ఆయన వెంట సూర్యాపేట డీఎల్‌పీఓ సాంబిరెడ్డి ఉన్నారు.

# అధికారులు బాధ్యతగా పని చేయాలి

● భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి
● ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ



భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని 11వ వార్డులో దరఖాస్తును స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, జనవరి 5 : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు ప్రగతినగర్, మండలంలోని దంతూరు, వంకమామిడి, ధర్మారెడ్డిపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జలాల్పూర్ స్వామి రామానంద గ్రామీణ సంస్థలో నిర్వహిస్తున్న శిక్షణ కోర్సులను ఆయన పరిశీలించారు. అనంతరం సంస్థ ఇన్‌చార్జి డైరెక్టర్ సాయిలక్ష్మి, ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ నాగిరెడ్డి, ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి, కోట పుష్పలతామల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, మండల ఇన్‌చార్జి విద్యాసాగర్, మున్సిపల్ ఇన్‌చార్జి దేవ్‌సింగ్, తాసీల్దార్ వీరాభాయ్, ఎంపీడీఓ బాలశంకర్, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షురాలు బత్తుల మాధవీశ్రీశైలంగౌడ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు సామ రవీందర్‌రెడ్డి, సర్పంచులు దొటి కుమార్, శంకరయ్య, కౌన్సిలర్లు కుడికాల అఖిల, భోగ భానుమతి, నాయకులు పాల్గొన్నారు.

వలిగొండ, జనవరి 5 : మండలంలోని వెల్వర్తి, మొగిలిపాక, జంగారెడ్డిపల్లి, కేర్చిపల్లిలో ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేశ్‌రాజ్, జడ్పీటీసీ వాకిటి పద్మాఅనంతరెడ్డి, సర్పంచులు ముద్దసాని శశికళారెడ్డి, పసల అన్నామేరి, ఎంపీడీఓ గీతారెడ్డి, తాసీల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని ఎల్లగిరి, నేలపట్ల గ్రామాల్లో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో చౌటుప్పల్ ఎంపీపీ తాండూరి వెంకట్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి శ్రీలక్ష్మి, ఎంపీడీఓ సందీప్‌కుమార్, తాసీల్దార్ హరికృష్ణ, సర్పంచ్ రిక్కల సత్తిరెడ్డి, వేణుగోపాల్, సాయిరెడ్డి బుచ్చిరెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ రూరల్ : ఎల్లగిరిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న చౌటుప్పల్ ఎంపీపీ వెంకట్‌రెడ్డి

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 17, 18వ వార్డుల్లో దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, ఎస్ఐ ధనుంజయ, కౌన్సిలర్లు గోపగోని లక్ష్మణ్, కామిశెట్టి శైలజ, నాయకులు వీరమళ్ల సత్తయ్యగౌడ్, పెద్దగోని రమేశ్‌గౌడ్, రహీం, అమర్ పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్ : పట్టణంలోని 13, 21వ వార్డులలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కవిత మాట్లాడుతూ అర్హులైన వారు సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, కమిషనర్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

## సమయ పాలన పాటించకుంటే కఠిన చర్యలు

● డీఈఓ నారాయణరెడ్డి



వెంకాంబావితండా పాఠశాలలో విద్యార్థుల పఠనా సామర్థ్యాలు తెలుసుకుంటున్న డీఈఓ నారాయణరెడ్డి

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 5 : ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని డీఈఓ కె.నారాయణరెడ్డి హెచ్చరించారు. మండలంలోని గిరిజన పాఠశాల, ఐదుదోనాలతండా, కొర్రతండా, పొర్లగడ్డతండా, డాకుతండా, కడిలబావితండా, వెంకాంబావితండా పాఠశాలలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకుండా ఇష్టానుసరంగా వచ్చి వెళ్తున్నారని తన దృష్టికి వచ్చిందని, చర్యలు తప్పవని హెచ్చరించారు. తొలిమెట్టు కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం అమలు చేసి విద్యా ప్రమాణాలు పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం వెంకంబావి తండా పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులకు ఒకరు గైర్హాజరు కావడంతో ఒక రోజు వేతనంతో పాటు షోకాజ్ నోటీస్ జారీ చేశారు. ఆయన వెంట ఎంఈఓ శ్రీధర్, సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

## 23న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

భువనగిరి కలెక్టరేట్, జనవరి 5 : భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్యపై ఈ నెల 23 అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినట్లు కలెక్టర్ కలెక్టర్ హనుమంతు కె జెండగే శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## కుక్కల దాడిలో గొర్రెలు మృతి

భువనగిరి కలెక్టరేట్, జనవరి 5 : మండలంలోని నాగిరెడ్డిపల్లిలో శుక్రవారం తెల్లవారుజామున వీధి కుక్కల దాడిలో ఆరు గొర్రెలు మృతి చెందాయి. బాధితుడు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తెల్జూరి మల్లయ్య గురువారం రాత్రి ఇంటి సమీపంలోని కొట్టంలో గొర్రెలను ఉంచారు. తెల్లవారుజామున కుక్కలు దాడి చేయడంతో ఆరు గొర్రెలు మృత్యువాత పడ్డాయి. రూ.50 వేలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు.

# వ్యవసాయ మోటార్ కేబుల్ వైర్ల చోరీ ముఠా అరెస్ట్

● ఐదుగురు అరెస్ట్



కేసు వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ నాగేశ్వర్‌రావు

గరిడేపల్లి, జనవరి 5 : రైతుల వ్యవసాయ పొలాల్లో విద్యుత్ మోటార్‌ల కేబుల్ వైరలు, ఇతర సామగ్రిని దొంగిలించి అమ్ముకుంటున్న దొంగల ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు వివరాలను శుక్రవారం గరిడేపల్లి పోలీస్ స్టేషన్‌లో జిల్లా అడిషనల్ ఎస్పీ మేకా నాగేశ్వర్‌రావు వెల్లడించారు. సాగర్ ఎడమ కాల్వ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన రైతుల పొలాల్లో విద్యుత్ మోటార్లకు సంబంధించిన కేబుల్ వైరలు, కాల్వ తూములకు గల గేట్లకు సంబందించిన ఇత్తడి వార్మ్‌వీల్స్, కవర్స్, పెద్ద బేరింగులు ఇటీవల కాలంలో చోరీకి గురయ్యాయి. బాధిత రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి దొంగల ముఠాను గుర్తించి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. సాగర్ తిరుమలగిరి మండలం నేతాపురం గ్రామానికి చెందిన పసుపులేటి రాంబాబు, బుర్రి బంగారు, అవిరెండ్ల రిత్విక్, తన్నీరు నర్సింహ, తన్నీరు అంజి, పొదిల నవీన్, నిడమనూరు మండలం కుంటిగొర్లగూడెం గ్రామానికి చెందిన సంద్రాల అశోక్, సంద్రాల సైదులు ముఠాగా ఏర్పడి సాగర్ ఎడమ కాల్వ పరిధిలోని మిర్యాలగూడ, మునగాల, ఖమ్మం, గరిడేపల్లి, ముదిగొండ తదితర ప్రాంతాల్లో సంచరిస్తూ కొన్నేండ్లుగా దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇటీవల సైతం 23 ప్రాంతాల్లో తూముల గేట్లకు బిగించే బేరింగులు, వ్యవసాయ మోటార్ కేబుల్ వైర్లు దొంగిలించినట్లు చెప్పారు. వాటిని వేములపల్లి, కేశరాజుపల్లి గ్రామాల్లోని వ్యక్తులకు అమ్మినట్లు వెల్లడించారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు అప్పన్నపేట సమీపంలో రెండు బైక్‌లు, ఆటోపై వస్తున్న ముఠా సభ్యుల్లోని ఐదుగురిని అరెస్ట్ చేయగా మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. నిందితుల వద్ద నుంచి ఆటో, రెండు బైక్లు, ఐదు కేజీల రాగి వైర్, రూ.6.75 లక్షల నగదును స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన ఐదుగురితో పాటు వీరు దొంగిలించిన సామగ్రిని కొనుగోలు చేసిన మరో ఇద్దరు వ్యక్తులను సైతం అరెస్ట్ చేసి మొత్తం ఏడుగురిని రిమాండ్‌కు పంపించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో కోదాడ డీఎస్పీ ప్రకాశ్, హుజూర్‌నగర్ సీఐ రామలింగారెడ్డి, గరిడేపల్లి ఎస్ఐ వెంకట్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాములు, లక్ష్మీనర్సయ్య, సిబ్బంది పాల్గొన్నారు.